ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 352 పేజీలు - 05 వెల - 04/- బుధవారం 04 సెప్టెంబర్ 2024

# ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదు

**వరద సహాయక చర్యల్లో అధికారులు బాధ్యతగా పనిచేయాలి..!**
**-బాధితులను ఆదుకునేందుకు సర్వ శక్తులూ ఒడ్డుతున్నాం.**
**-మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ.**





నా సర్వశక్తులొడ్డైనా బాధితులను ఆదుకుంటా. రెండు రోజులు ఇబ్బంది పడ్డారు. ఇక ఇబ్బంది పడటానికి అవకాశం ఉండకూడదు. ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను.వాటిని పాటించకపోతే కఠిన చర్యలకు తీసుకోవడానికి వెనకాడను. ఆహార సరఫరా సమయంలో బాధితులు ఎక్కువగా గుమికూడకుండా ఉంటే మీరుండే ప్రాంతానికే తీసుకొచ్చి అందిస్తాం.

2లో

# వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరతా..!

-సీఎం చంద్రబాబు

-బుడమేరుకు గేట్లు ఉన్నాయని మాట్లాడిన జగన్ ఎలా ముఖ్యమంత్రి అయ్యారో తనకి తెలియట్లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా

-నాడు వరదల్లో రెడ్ కార్పెట్ వేసుకొని తిరిగిన జగన్, నేడు గతిలేక బురదలో దిగారని దుయ్యబట్టారు.

-విపత్తులను ఎదుర్కొనే విషయంలో జగన్ నుంచి తాము నేర్చుకునే స్థితిలో లేమని స్పష్టం

-ఓ పథకం ప్రకారమే అమరావతిపై పనిగట్టుకొని జగన్ విషప్రచారం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.



ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 03:
విజయవాడలోని పలు కాలనీల్లో పర్యటించిన తర్వాత ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. వరదలో చివరి ప్రాంతాలకు సహాయం అందించలేకపోవటం బాధగా ఉందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, ధనికులు, చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ దీనావస్థలో ఉన్నారని ఆయన బాధను వ్యక్తం చేశారు. ఒకవైపు వరద నీటిని నియంత్రించే చర్యలను చేపడుతూనే మరోవైపు చివరి ముంపు బాధితులకు ఎక్కడికక్కడ సహాయం అందించే కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

మిగతా 2లో

## నీకు ఆడ బిడ్డలున్నారు కదా.. జగన్..!



4లో

## కూటమి ప్రభుత్వంపై జనసేన ఎమ్మెల్యే తిరుగుబాటు



4లో

# గత ప్రభుత్వం బుడమేరును నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ ముప్పు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 03:
గత ప్రభుత్వం బుడమేరును నిర్లక్ష్యం చేయడం వల్లనే బెజవాడకు ఈ వరద ముప్పు సంభవించిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొద్దిసేపటి క్రితం విపత్తు నిర్వహణ కమిషనర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారుఎప్పుడూ లేనంతగా వర్షాలు, వరద రావడం కారణంగా చాలా ప్రాంతాలు నీట మునిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రులు, ఏమ్మెల్యే లు క్షేత్రస్థాయిలో పరిస్థితులు పర్యవేక్షిస్తున్నారు.
పంచాయతీరాజ్ శాఖ తరపున ప్రజలకు సహాయ కార్యక్రమాలు, ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు పునరుద్ధరించేందుకు పనిచేస్తున్నారు. విజయవాడ లో బుడమేరు పొంగిపోర్లటంతో విపరీతమైన నష్టం జరిగింది. గత ప్రభుత్వం బుడమేరు నుండి ఔట్ లెట్ కెనాల్స్ ఏర్పాటుపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. వర్షాలు తగ్గిన వెంటనే బుడమేరు నుండి వరద సమయాల్లో నీళు ్ళ వెళ్ళిపోవడానికి ఔట్ లెట్ కాలువలు ఏర్పాటు చేస్తాం.
గత ప్రభుత్వం ప్రాజెక్టు పనులను గాలికి వదిలేసింది. గతంలో అన్నమయ్య డ్యాం కూడా వారి నిర్లక్ష్యం కారణంగా తీవ్ర నష్టం జరిగింది.విజయవాడ నగరాన్ని వరదల నుండి




రక్షించుకోవడంపై వర్షాలు తగ్గిన తరవాత ప్రణాళికలు చేపడతాం. ఇతర నగరాల్లో కూడా వరద నియంత్రణ ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుతం నీటి మట్టం తగ్గుతూ వస్తుంది. రేపటికి పూర్తిస్థాయిలో వరద అదుపులోకి వస్తుంది అని అధికారులు చెప్తున్నారు. ఇది ప్రకృతి విపత్తు. బుడమేరు గతంలో సరిగ్గా నిర్వహించినట్లైతే ఇలా జరిగేది కాదు,ప్రభుత్వం తరఫున అన్నిరకాల సహాయక చర్యలు చేపట్టాం. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ల ద్వారా ప్రజలను రక్షిస్తున్నారు. అలాగే పంచాయతీ రాజ్ నుండి 242 టీమ్స్ పనిచేస్తున్నాయి.

మిగతా 4లో

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు తాత్కాలిక వాయిదా.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 03:
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం05-09-2024 సి కె కన్వెన్షన్ , మంగళగిరి లో చేయుటకు ఏర్పాట్లు చేయడం జరిగింది. కానీ వాతావరణం అనుకూలించని కారణంగా,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మంత్రులు, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అధికారులందరూ వివిధ జిల్లాల్లో వచ్చిన వరద బాధితుల సహాయ కార్యక్రమాలలో పాల్గొనడం మరియు పురస్కార గ్రహీతల రవాణా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర స్థాయిలో నిర్వహించాల్సిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం వాయిదా వేయడం జరిగిందని డైరెక్టర్ వి.విజయరామరాజు, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలియజేశారు. మళ్ళీ ఎప్పుడు నిర్వహించేది పత్రికాముఖంగా తెలియజేస్తామని తెలపడం జరిగింది.

# 22 కి.మీ జేసీబీపైనే ప్రయాణించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

**వరద ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న సాయాన్ని పర్యవేక్షించిన సీఎం చంద్రబాబు.**

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 03:
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడవ రోజూ వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. మధ్యాహ్నం 1 గంట నుంచి దాదాపు నాలుగున్నర గంటలు వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. కార్లు వెళ్లే అవకాశం లేని చోట కాన్వాయ్ ను పక్కన పెట్టి దాదాపు 22 కిలోమీటర్లు జేసీబీపైనే చంద్రబాబు పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికీ ముంపులో ఉన్న బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లారు. వదర బాధితులకు అందుతున్న సాయాన్ని స్వయంగా అడిగితెలుసుకున్నారు. వారి ఆవేదన, బాధను విని ధైర్యం చెప్పారు. ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా



ఉంటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రెండు రోజులుగా బసచేస్తున్న సిఎం...మూడవ రోజు మధ్యాహ్నం 1 గంటకు బయలుదేరి భవానీపురం వెళ్లారు. ముందుగా అక్కడ బాధితులతో మాట్లాడారు. **మిగతాది 4లో...**

# జగన్ కు పులివెందుల భయం పట్టుకుందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 03:
పులివెందుల కూడా తన చేజారకుండా ముందు జాగ్రత్తగా జగన్ మోహన్ రెడ్డి ఈ మధ్య తరచూ సొంత నియోజకవర్గ పర్యటనలు చేస్తున్న సంగతి తెలిసిందే. రెండు రోజుల క్రితం కూడా మూడు రోజుల పులివెందుల పర్యటనను జగన్ చేశారు.ఆ మూడు రోజులు పులివెందులలో ప్రజాదర్బార్ నిర్వహించారు. 2 రోజుల పాటు ప్రజలను, నాయకులను కలిశారు. ఆయన గత 3 పర్యటనల్లో వచ్చిన జనంలో ఈసారి సగం మంది కూడా రాలేదు. అది కూడా ఆ వచ్చిన వారు వైఎస్ భాస్కర రెడ్డి, వైఎస్ అవినాశ్ రెడ్డి కుటుంబానికి సన్నిహితులే.కానీ పులివెందులకు చెందిన సామాన్య జనం మాత్రం మొహం చాటేశారు. తన ఫ్యామిలీకి కంచుకోటగా భావించే పులివెందులలో తనను కలిసేందుకు స్థానిక ప్రజలు రాకపోవడం చూసి జగన్ విస్మయానికి గురయ్యారని తెలిసింది. **మిగతాది 2లో...**



# వరద బాధితుల కోసం 'అక్షయపాత్ర'.. 5 లక్షల మందికి భోజనం.!




ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 03: గుంటూరు జిల్లా మంగళగిరిలోని హరేరామ హరేకృష్ణ మూవ్?మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే అక్షయపాత్ర మరో అరుదైన రికార్డును సాధించింది. అక్షయపాత్ర వంటశాలలో వరద బాధితుల కోసం 5 లక్షల ఫుడ్ ప్యాకెట్లు సిద్ధం చేసింది. ప్రభుత్వం, దాతల సహకారంతో ఈ అరుదైన రికార్డు సాధించామని అక్షయపాత్ర అధికారి విలాస దాసప్రభు చెప్పారు. వరద బాధితుల కోసం మంచి రుచికరమైన, పౌష్టికాహారాన్ని తయారు చేస్తున్నట్లు వివరించారు.మొదటి రోజు 60 వేలు, 2వ రోజు లక్ష, 3వ రోజు 2 లక్షలు, 4వ రోజు 5 లక్షల మంది వరద బాధితులకు ఆహారాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇంత పెద్దమొత్తంలో తయారైన ఆహారాన్ని ప్యాకింగ్ చేసేందుకు స్వచ్ఛందంగా మహిళలు, వివిధ సంస్థలు, అసోసియేషన్ సిబ్బంది, మెప్మా, మహిళా పోలీసులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ ఆహారాన్ని సక్రమంగా బాధితులకు అందించేందుకు మంగళగిరి నగరపాలక సంస్థ అధికారులు పెద్ద కసరత్తు చేస్తున్నారు.గుంటూరు, చిలకలూరిపేట, తెనాలి పురపాలక సంఘం నుంచి రోజుకు 400 మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఏయే వాహనం ఎక్కడికి వెళ్లాలి ఎన్ని ఆహార ప్యాకెట్లు పంపుతున్నారని కచ్చితంగా లెక్కవేసి మరీ పంపుతున్నారు. ఆహారాన్ని బాధితుల వద్దకు చేరవేసేందుకు ఆయా పాఠశాలలు, కళాశాలల యజమానులు ఉచితంగా వాహనాలు పంపుతున్నారు. ఈ వాహనాల్లోకి ఆహార ప్యాకెట్లు ఎక్కించేందుకు మంగళగిరికి చెందిన మోటారు మెకానిక్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు.

## బాధితులకు అండగా ప్రభుత్వం.. డ్రోన్ల ద్వారా ఆహారం పంపిణీ.!



ఆంధ్రప్రగతి విజయవాడ సెప్టెంబర్ 03: విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను ప్రభుత్వం వేగవంతవంతం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరుండి వాటిని పర్యవేక్షిస్తున్నారు. సీఎం ఆదేశాలతో మరో 200ల మంది ఎన్డీఆర్ఎఫ్ బలగాలు రంగంలోకి దిగాయి. సహాయక చర్యల కోసం బయట నుంచి కూలీలను కూడా తరలిస్తున్నారు. బోట్లు, హెలికాప్టర్ల సాయంతో తాగునీరు, శక్తినిచ్చే పానీయాలు, బిస్కెట్లు, ఇతర ఆహార పదార్థాలను బాధితులకు చేరవేస్తున్నారు. అవి వెళ్లలేని ఇరుకు ప్రాంతాల్లోకి డ్రోన్లను వినియోగిస్తున్నారు. వాటి ద్వారా ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్నారు. మరోవైపు విజయవాడలో వరద క్రమంగా తగ్గుతోంది. అనేక ప్రాంతాల్లో కరెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ పునరుద్ధరణకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది. యనమలకుదురులోని పలు కాలనీల్లో ఇళ్లలో నీరు తగ్గింది. దీంతో స్థానికులు తిరిగి ఇళ్లలోకి చేరుకుంటున్నారు. సింగ్‌నగర్‌లో వరద ప్రభావం తగ్గేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది. ప్రకాశం బ్యారేజీకి కొంతమేర వరద తగ్గడంతో లంక గ్రామాలు ఊపరి పీల్చుకున్నాయి.

## వరద బాధితుల కోటి విరాళం అందించిన నెల్లూరు టీడీపీ ఎంపీ.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 03: ఏపీలో వరద బీభత్సం పట్ల, వరద బాధితులకు సాయం చేసేందుకు పెద్ద మనసుతో నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముందుకు వచ్చారు. రూ.1 కోటి విరాళం ప్రకటించారు.

ఈ మేరకు తన అర్ధాంగి వేమిరెడ్డి ప్రశాంతితో కలిసి విజయవాడలో సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటీవల ఎన్నికల్లో నెల్లూరు లోక్ సభ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఘనవిజయం సాధించగా... ఆయన భార్య ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలుపొందారు.

# జగన్ కు పులివెందుల భయం పట్టుకుందా..?

(మొదటి పేజీ తరువాయి)

అసలు శనివారం రాత్రి పులివెందులలో తన నివాసానికి చేరుకునే సమయానికి అక్కడ ప్రజలు ఎవరూ లేరు. ఆదివారం ఆయన ఆఫీసులో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనాలు వచ్చారు కానీ పులివెందుల నియోజకవర్గంలోని ప్రజలు లేరు. కేవలం వైఎస్ కుటుంబ పెద్దలకు సన్నిహితులు మాత్రమే అక్కడికి వచ్చారు.

అవినాశ్ రెడ్డి బాబాయి, మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి జగన్ వద్దకు వచ్చారు. ఆ సందర్భంలో ఓ ఐదారుగురు కౌన్సిలర్లు, చోటామోటా లీడర్లు ఆయన వెంట వచ్చారని తెలిసింది. వెంటనే జగన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నీకు వీళ్లు తప్ప ఇంకెవరూ లేరా? ప్రజలు ఎవరినీ పట్టించుకోవా అని ఆయన ముఖం మీదే అడిగినట్టు తెలిసింది. ఆదివారం రాత్రి ప్రజాదర్బార్ ముగిసిన తర్వాత ఇంట్లో తన సతీమణి భారతి, అవినాశ్‌రెడ్డి, మరో ఒకరిద్దరు నాయకులు కూర్చొని మాట్లాడుకుంటుండగా.. పులివెందులలో ఏం జరుగుతోందని జగన్ ఆరా తీసినట్లు తెలిసింది.తన గత 3 పర్యటనలలో కనిపించిన వారు కూడా రాలేదని, అసలు సామాన్య ప్రజలు ఎవరూ ఎందుకు రావడం లేదని జగన్ వాకబు చేశారు. నియోజకవర్గంలో ఉండి ఏం చేస్తున్నావన.. అవినాశ్‌రెడ్డిపై జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. ఫ్రస్టేషన్‌తో తల బాదుకున్నారని కూడా సన్నిహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తీవ్రమైన ఆగ్రహానికి గురైన ఎంపీ అవినాశ్ రెడ్డి ఇంటి నుంచి బయటికి రాగానే పక్కనే ఉన్న తన పీఏ చెంప పగలగొట్టినట్లుగా తెలిసింది. జగన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయిన ఈ మూడు నెలల్లో పులివెందుల పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి. జగన్‌కు టీడీపీ నినాదం అయిన 'వై నాట్ పులిందుల' భయం పట్టుకున్నట్లుగా చెబుతున్నారు. అందుకే ఆయన తన సొంత నియోజకవర్గం మీద ఫోకస్ చేశారు. ఇటీవల పులివెందుల మున్సిపాలిటీపైన కూడా కూటమి సర్కారు కన్ను పడింది. దీంతో పార్టీ నాయకులు చేజారిపోతారని జగన్ భావిస్తున్నారు. అందుకే సొంత నియోజకవర్గంలోని మున్సిపాలిటీని కాపాడుకోవాలని జగన్ అక్కడకు వెళ్లారని అంటున్నారు.

# బెజవాడ మునక... గుర్తుకొస్తున్న బ్రహ్మం గారి జోస్యం..!



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 03: వీర బ్రహ్మేంద్ర స్వామి వారు కాలజ్ఞానం చెప్పారు. ఆయన ఇప్పటికి అయిదు వందల ఏళ్ళ క్రితం వారు. ఆనాడు ఆయన చెప్పిన అనేక జోస్యాలు తరువాత కాలంలో నిజం అయ్యాయి.

జనాలను నిశ్చేష్టులను చేశాయి. అలాంటి జోస్యమే ఒకటి ఆయన విజయవాడ మీద కూడా చెప్పారు. బెజవాడ లో క్రిష్ణ ఉప్పొంగి కొండ మీద ఉన్న కనకదుర్గమ్మ ముక్కు పుడకను తాకుతుంది అని బ్రహ్మం గారు ఆనాడు రాశారు.ఇపుడు చూస్తే విజయవాడ నిండా నీట మునిగింది. ఏకంగా మోకాల్లోతు పైగా నీళ్ళతో రోడ్లు నిండిపోయాయి. ఇళ్ళలోకి నీళ్ళు వస్తున్నాయి. బుడమేరు పొంగి పొరలి నగరం మీద పడింది. భారీ ప్రాజెక్టులు ఎపుడూ నిండవు, నిండినా అక్కడితో వాన ఉధృతి ఆగడం జరుగుతుంది. కానీ ఒకే రోజు ఏకంగా 29 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయితే తట్టుకోవడం కష్టమే కదా.వాగులు వంకలు అన్నీ ఒక్కటి అయి బెజవాడ మీదకు దండెత్తి వచ్చాయి. దాంతో నగరం నీటి మాటున దాగిపోయింది. బెజవాడలో ఎటు చూసినా నీరే కనిపించింది. ఎక్కడికీ పోని నీరుతో జనం సతమతమవుతున్నారు. జనాలు అలా బిక్కుబిక్కుమంటున్నారు.కేవలం రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి ఈ పరిస్థితి. ఇంకా మరి రెండు మూడు రోజులు భారీ వానలు కురుస్తాయని అంటున్నారు. అంతే కాదు ఎన్టీయార్ జిల్లాకు రెడ్ అలెర్ట్ ని వాతావరణ శాఖ ప్రకటించింది. దాంతో ఈ భారీ వానలు ఏమి కొంప ముంచుతాయో అని అంతా తల్లడిల్లుతున్నారు.ఇప్పటికే తిండి లేదు, ఆహారం లేదు, నీరు లేదు, నిద్ర లేదు ఇలా ఉంది బెజవాడ జనం పరిస్థితి. బెజవాడ ఎటు నుంచి ఎటు పోవడానికి అయినా కీలకమైన జంక్షన్. అలాంటి జంక్షన్ ఆగిపోయింది. దాంతో రైళ్లు బస్సులు కూడా ఆగిపోయాయి. అటు నుంచి వరకూ ఇతర రాష్ట్రాల లింక్ కూడా ఆగిపోయింది.మొత్తం మీద చూస్తే బెజవాడ ఇప్పట్లో నీటి నుంచి బయటకు వస్తుందా అన్న చర్చ కూడా సాగుతోంది. బెజవాడని బయటకు తేవడానికి తిరిగి సాధారణ పరిస్థితులు కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.ప్రయత్నం చేస్తున్నారు.ఆయన బెజవాడ వీధులలో రెస్క్యూ టీంలతో కలసి బోట్ల మీద ప్రయాణం చేశారు. అదే విధంగా బెజవాడ సాధారణ పరిస్థితికి వచ్చేంత వరకూ తాను ఎన్టీయార్ జిల్లా కలెక్టరేట్ లోనే ఉంటాను అని కూడా బాబు ప్రకటించారు. మొత్తం మీద ఈ రకంగా వరదతో బెజవాడ నీట మునగడంతో ఇప్పటికి తాత్కాలిక చర్యలతో సరిపెడితే మాత్రం రానున్న కాలంలో ఇంతకు ఇంతా నగరం నీట మునుగుతుందని అపుడు బ్రహ్మం గారి జోస్యమే నిజం అవుతుందని జనాలు బెంగటిల్లుతున్నారు. ప్రభుత్వం తక్షణం శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. అంతే కాదు ఆక్రమణలను తొలగించి బెజవాడను నీరు పల్లమెరుగు అన్నట్లుగా తీర్చిదిద్దాలని అంతా కోరుకుంటున్నారు.

# ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదు.

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 03: క్షేత్ర స్థాయిలో పర్యటించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. విపరీతంగా వచ్చిన వరదతో మూడు రోజులుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారిని ఇబ్బందుల నుండి బయటకు తెచ్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నా, 6 హెలికాప్టర్లు, 30 డ్రోన్లు తెప్పించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. 179 సచివాలయవాల పరిధిలో ఒక్కో సచివాలయానికి ఒక సీనియర్ అధికారిని నియమించాం. బాధితుల వద్దకు ట్రాక్టర్లు, వ్యాన్లు, ప్రొక్లెయిన్లు, బోట్లు ఎలా వెళ్లడానికి సాధ్యమైతే ఆ విధంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేశాం. 32 మంది ఐఏఎస్ అధికారులు విధుల్లో ఉన్నారు. 10 జిల్లాల నుండి బాధితుల కోసం ఆహారం తెప్పిస్తున్నాం. మూడు పూటలా బాధితులకు ఆహారం అందిస్తున్నాం. చివరి వ్యక్తి వరకూ సాయం అందిస్తాం. నా సర్వశక్తులొడ్డైనా బాధితులను ఆదుకుంటా. రెండు రోజులు ఇబ్బంది పడ్డారు. ఇక ఇబ్బంది పడటానికి అవకాశం ఉండకూడదు. ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను.వాటిని పాటించకపోతే కఠిన చర్యలకు తీసుకోవడానికి వెనకాడను. ఆహార సరఫరా సమయంలో బాధితులు ఎక్కువగా గుమికూడకుండా ఉంటే మీరుండే ప్రాంతానికే తీసుకొచ్చి అందిస్తాం. ఒక్కో బోటులో నలుగురు సిబ్బంది, ఒక ఆక్టోపస్, ఒక గ్రేహౌండ్ ఉంటారు. సరిగా పనిచేయని పోలీసులను కూడా హెచ్చరిస్తున్నా,ప్రజలకు నష్టం జరిగితే ఊరుకునేది లేదు. రెండు రోజులుగా వరద బాధిత ప్రజలు పడుతున్న బాధలు నేను నేరుగా చూశాను. బిడ్డను బతికించుకోవడానికి భార్యను భర్త వదిలి రావాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి. వృద్ధులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఇంట్లోకి నీళ్లతో పాటు పాములు వచ్చి చేరుతున్నాయి.దీంతో భయాందోళనకు గురవుతున్నారు. ప్రతి కుటుంబం బాధలో ఉంది.మానవతా దృక్పదంతో పని చేద్దాం. బాధితులు కూడా ఐవీఆర్ఎస్ కాల్ కు సరైన సమాధానం ఇవ్వండి. ఎక్కడ ఆహారం అందలేదో అక్కడికి అధికారులను పంపుతాం. విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి. మూడు రోజులుగా వదర ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నా,ఇక నుండి ఎవ్వరు పని చేయకపోయినా కఠిన చర్యలు ఉంటాయి. మానవతా దృక్పదంతో పనిచేసే ప్రభుత్వ ప్రతిష్ట పెంచుకుందాం. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులు ఒడ్డి కాపాడాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదు. బాధితుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం. బాధితులంతా సంయమనం పాటించాలి.అరగంట ఆలస్యమైనా అందరికీ న్యాయం చేస్తాం. రాష్ట్రంలోని ప్రజలకు కూడా పిలుపునిస్తున్నా,సమాజంలో బాధ్యత కలిగిన మనం బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ఏ విధంగా సాయం అందిస్తారో మీ ఇష్టం. సాటి మనిషి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు భోజనం అందిస్తారా, నిత్యావసర సరకులు అందిస్తారా, పరామర్శించి ధైర్యం చెప్తారా ఏదైనా మీ శక్తి మేరకు చేయండి. సమాజం బాగుంటేనే మనం బాగుంటాం. మేము చేయాల్సిన పనులన్నీ చేస్తున్నాం. కొందరు చెత్త రాజకీయాలు చేయకుండా ప్రజాహితం కోసం పనిచేయాలి. ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. అధికారులు బాధ్యటాయితంగా పనిచేయాలి. సహాయకచర్యలకు భంగం కలిగించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని కుట్రలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని సాహించేది లేదు. మీడియా ప్రతినిధులు కూడా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి...తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సమంజసం కాదు. పెద్ద ఎత్తున నీటి ట్యాంకులు తెప్పించి పరిసరాలు శుభ్రం చేస్తాం. మరో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తాం. ఐదేళ్లు వ్యవస్థలన్నీ నిర్వీర్యంఅయ్యాయి...అధికారులు పని చేయడం మానేశారు. ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొందరు అధికారులకు షోకాజ్ నోటీసులు కూడా పంపించాం. ఇప్పటికే జక్కంపూడిలో ఓ అధికారిని సస్పెండ్ చేశాం. సరిగా పని చేయకపోతే ఎవరినీ ఉపేక్షించం. మంత్రులు కూడా సరిగ్గా పనిచేయకపోయినా చర్యలు తీసుకుంటాం.

మన కుటుంబ సభ్యులు ఒకరు చనిపోతే మనం ఎలా బాధపడతామో అధికారులు కూడా ప్రజల బాధల పట్ల అదే విధంగా ఆలోచించాలి. ఎన్నో ఘటనలు చూశాను...అందుకే నాకు బాధ కలిగింది. వర్షం పడి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే గుడ్లవల్లేరు కాలేజీలో సమస్య అంటూ మాట్లాడుతున్నారు. సిగ్గుంటే ఇలా మాట్లాడతారా.?%య% రాజకీయ ముసుగులో నేరస్తులుగా ఉండేవారు మా అటెన్షన్ డైవర్ట్ చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి కొట్టుకొచ్చిన బోట్లపైనా విచారణ చేస్తాం. బోట్లు తగిలిన చోట్ల పిల్లర్ దెబ్బతింది. ఫుడ్ పాయిజన్ చేస్తున్నారు. బాబాయ్ ని చంపి నారాసుర రక్త చరిత్ర అని నాపై వార్తలు రాసిన వాళ్లపై ఇలాంటి అనుమానులు ఎందుకు రావు.? తప్పులు జరక్కుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది..దుర్మార్గుల నుండి ప్రజల్ని కాపాడుకుని మనం ముందుకెళ్లాలి. ఏస్థాయిలో తప్పు జరిగినా ఉపేక్షించను. నిన్న, మొన్న కొందరు అధికారులు సరిగా పని చేయలేదు. ప్రజలు కట్టే పన్నుల నుండి జీతాలు తీసుకుంటున్నారని గుర్తుంచుకోవాలి. సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చి పరువు పోగొట్టుకోవద్దు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరుతున్నా,

నిన్న ఐదు నిమిషాలు జగన్ వచ్చి షో చేశారు. కనీసం ఒక్కరికైనా ఒక పొట్లం ఆహారమైనా అందించారా.? ఒక్కరినైనా రక్షించారా..కనీసం పలకరించారా.? వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. అంతర్జాతీయ డ్రగ్ మాఫియా డాన్ ఎస్కో బార్ కూడా జగన్ లాగే వ్యవహరించేవారు. వీఆర్ లో పెడితే పని చేయరా...జీతం తీసుకోవడం లేదా.? ప్రజలు ఉంటేనే మనం ఉంటాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కొందరు మీనవేషాలు లెక్కిస్తున్నారు. నేను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, బాధితులకు సాయం అందించాలని ఆదేశించినా క్షేత్ర స్థాయిలో కొందరు అధికారులు పని చేయడం లేదని బాధితులు చెప్తున్నారు. హుద్ హుద్ సమయంలో చేసిన సేవలను నాడు ప్రధాని చూసి అభినందించారు. ఈ వరదలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఇక్కడే ఉండి పని చేస్తున్నాం. మూడు రోజులు బిడ్డకు పాలు అందకపోతే ఏ తల్లిదండ్రులైనా బాధపడతారు..అందుకే మానవతా దృక్పందంతో పని చేయాలని చెప్తున్నా. రేపటిలోగా సరిగా పని చేయని అధికారులు తీరు మార్చుకోకపోతే ఇక ఆ తర్వాత మీరే చూస్తారు' అని సీఎం హెచ్చరించారు.

# వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరతా..!

(మొదటి పేజీ తరువాయి)

గత 5ఏళ్లలో గండి పూడ్చే పనులు జరగకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో ఎప్పుడూ లేనంత వరదతో ప్రకాశం బ్యారేజ్ వద్ద రికార్డు వరద నమోదైందని వివరించారు. ప్రకాశం బ్యారేజీ గేట్లు 11.95లక్షల క్యూసెక్కులకు తగ్గట్టు డిజైన్ చేస్తే, 11.43 లక్షల క్యూసెక్కుల వరద రావటం చరిత్రలో ఎప్పుడూ లేదని చెప్పారు. ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధితులందరినీ ఆదుకోవాలనే ఉద్దేశంతో తగిన ఏర్పాట్లు చేశామని వివరించారు. బాధితులందరినీ ఆదుకున్నాకే కలెక్టరేట్ నుంచి కదులుతామని స్పష్టం చేశారు.అజ్ఞానం, విచ్చలవిడి తన ఇంటిని కాపాడేందుకు బుడమేరుకు నీరు పంపించానని జగన్ మాట్లాడారని మండిపడ్డారు. జగన్‌కు రాష్ట్రం పట్ల బాధ్యత లేకపోవచ్చు కానీ తనకు పూర్తిస్థాయి బాధ్యత ఉందని స్పష్టం చేశారు. విజయవాడ జల విలయం నుంచి కోలుకునేందుకు కేంద్రం సాయం తప్పనిసరన్న చంద్రబాబు, అందుకే వెంటనే ప్రధాని, హోంమంత్రితో మాట్లాడి పరిస్థితిని వివరించానని చెప్పారు. ప్రస్తుత విపత్తుని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరతామని తెలిపారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లో అన్ని వివరాలతో కేంద్రానికి లేఖ రాస్తానని చెప్పారు. నా రాజకీయ జీవితంలో చూసిన అతి పెద్ద విపత్తు ఇది. ఇంతకుముందు హుద్‌హుద్, హరికేన్, తిత్లీ వంటి విపత్తులని ఎదుర్కొన్నాం. వాటితో పోల్చితే ఇక్కడ ప్రజలు చాలా అవస్థలు పడ్డారు. ఆస్తి నష్టం భారీగా సంభవించింది. అందువల్ల కేంద్ర ప్రభుత్వాన్ని ఈ విపత్తుని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరుతున్నాం. అన్ని వివరాలు కేంద్రానికి పంపుతాం. ప్రజలని ఈ విపత్తు నుంచి బయట పడేసేందుకు, జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు, వీలైనంత ఎక్కువ సాయం చేయాలని అభ్యర్థిస్తాం.ప్రకాశం బ్యారేజీని 2బోట్లు వచ్చి ఢీ కొనటం ప్రమాదవశాత్తు జరిగిందే కావొచ్చని, కానీ వివేకాను హత్య చేసి గుండెపోటుగా చిత్రీకరించిన వారు ఇలాంటి పనేందుకు చేయరనే అనుమానం ఉందన్నారు. గుడ్లవల్లేరు కళాశాల విషయంలో వైకాపా తీరుపై ధ్వజమెత్తిన చంద్రబాబు, ప్రతిదీ రాజకీయం చేయడమేనా అని వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

బుధవారం 04 సెప్టెంబర్ 2024

## రుద్రవరం నందు ప్రారంభమైన
# తితిదే ధార్మిక కార్యక్రమాలు

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.





ఆంధ్ర ప్రగతి రుద్రవరం సెప్టెంబర్ 03:
మండలకేంద్రమైన రుద్రవరం లోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రవచకులు శ్రీనివాస రామానుజ దాసు భాగవత తత్వాన్ని గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్, వెంకటేశ్వర్లు, రమణ, భజన బృందం భక్తులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరెజెస్ కార్పొరేషన్ ప్రైవేట్ పరం చేయరాదు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:
ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్రేవరేజెస్ కార్పొరేషన్ ను ప్రైవేట్ పరం చేయరాదని సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ ఎస్ బి సి ఎల్ నంద్యాల డిపో డిఎంకు మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు మాట్లాడుతూ అక్టోబర్ ఒకటో తేదీ నుండి నూతన మధ్య విదానం పూర్తిగా ప్రైవేటీకరణ అవుతుందని పలు దినపత్రికలు మీడియా ఛానల్స్ సోషల్ మీడియాలో వచ్చిన కథానాలు మా ఉద్యోగుల పొట్ట కొట్టే విధంగా ఉపాధిని తీసేసే విధంగా ఉందని ఈ ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలని అన్నారు. ఈ ప్రైవేటీకరణ విధానాన్ని విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల దాదాపు 15 వేల కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కే. సుబ్బారావు, వై.రవి, ఎం వెంకట్, వెంకటసుబ్బయ్య, సివి ఎన్ ప్రసాద్,వెంకటసుబ్బయ్య, అల్లి భాష, ప్రసాదు, వెంకటరమణతో పాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించిన షేక్ ఫర్వాతుల్లా ను అభినందించిన జిల్లా ఎస్పీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1వ తేదీలలో తిరుపతిలోని సంస్కృత సెంట్రల్ యూనివర్సిటీ ఆవరణంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో భాగంగా నంద్యాల త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి షేక్ ఫర్వాతుల్లా బంగారు పతకం సాధించడం జరిగింది.బంగారు పతకం సాధించడంతోపాటు వచ్చే నెల 17నుండి 20వ తేదీ వరకు పాండిచ్చేరిలో జరగబోవు జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారు. జాతీయ స్థాయి పోటీలలో పథకాలు సాధించి రాష్ట్రానికి మరియు జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. బంగారు పథకం సాధించిన క్రీడాకారుడిని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, మరియు త్రీ టౌన్ సీఐ సూర్య మౌళి అభినందించారు.

## తాలూకా పోలీసు స్టేషన్ పరది లో జరిగిన దొంగతనం కేసులో ముద్దాయిల అరెస్ట్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:**



నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ సి ఐ అస్రర్ బాష ఆద్వర్యంలో నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ ఎస్. ఐ కె . నజీర్ హుస్సైన్ మరియు నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ సిబ్బంది 03.09.2024 వ తేదీ ఉదయం 11.30 గంటలకు నంద్యాల జిల్లా, నంద్యాల మండలము, వైస్సార్ నగర్ లో ఉన్న రెండవ నీళ్ళ ట్యాంక్ ఉన్న కంప చెట్ల వద్ద నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ నందు 01.09.2024 వ తేదీ నందమూరి నగర్ నందు జరిగిన దొంగతనం కేసు అనగా Cr.No. 176/2024, U/సెకండ్ 331 (4), 305 బి ఎన్ ఎస్ కేసులోని ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి నుండి 1. ¼ హెచ్ పి ఆస్పర్ నీళ్ళ మోటార్ , 2. రెండు హెచ్ పి ఆస్పర్ టెక్సమో నీళ్ళ మోటార్ లను మరియు నేర సమయం లో ఉపయోగించిన మోటార్ సైకిల్ ను వారి నుండి స్వాదినం చేసుకొన్నారు.

**ముద్దాయిల వివరాలు**

1. బండ నాగ రాజు, వయస్సు. 28 సం, లు, తండ్రి వెంకటసుబ్బయ్య,, H.No. 25-450-1-B1-525, నందమూరి నగర్, నంద్యాల మండలం మరియు జిల్లా
2. షేక్ పాంషా వలి, వయస్సు. 26 సం, లు, తండ్రి ఖాజా హుస్సైన్, H.No. 25-450-1B-104, నందమూరి నగర్, నంద్యాల మండలం, నంద్యాల జిల్లా

# నీతి నిజాయితీ గల వ్యక్తిని టార్గెట్ చేసిన ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలి

## -ఎస్సీ ఎస్టీలు సమిష్టిగా ఉంటేనే లక్ష్యాన్ని చేరుకుంటాం.

### -డాక్టర్ గోవింద్ నాయక్కి అన్యాయం జరిగితే సహించేది లేదు



ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ సెప్టెంబర్ 03:
కుట్రపూరితంగానే నిజాయితీగల అధికారి డాక్టర్ గోవింద నాయక్ పై ఆరోపణలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం నంద్యాల జిల్లాలోని ప్రముఖ హోటల్ సూరజ్ గ్రాండ్ నందు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో వివిధ గిరిజన సంఘాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూనంద్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గోవింద నాయక్ పై కుల వివక్షతతో అదే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులె దాడి చేసి ఆయన ఆత్మాభిమానాన్ని దెబ్బతీయడం దారుణమైన చర్య అన్నారు. గిరిజన సంఘాలుగా ముక్కుమూడిగా ఏర్పడి దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఉన్నత అధికారుల పైన కింది స్థాయి ఉద్యోగులే ఇలా ప్రవర్తిస్తే కలెక్టర్లకు , ఎస్పీలకు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రినీ కూడా లెక్కచేయరని సమావేశంలో ధ్వజమెత్తారు. ఒక గిరిజనుడు ఉన్నత అధికారిగా ఉండడం తప్పు, ఎప్పుడు వాళ్ళ కిందే పని చేయాలా, ఒక అధికారికి అవమానించేలా ఎందుకు నిరసనలు దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. నీతి నిజాయితీతో పని చేస్తే ఇలా దాడితో స్వాగతం పలుకుతారా. దళిత గిరిజనులు ఉన్నత స్థానంలోకి ఉండడం అగ్రవర్ణాలకు ఇష్టం లేకనే ఇలా ప్రవర్తిస్తున్నారని వాపోయారు.

అధికారిపై దాడిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సంఘాల నేతలు విన్నవించాయి..నీతి నిజాయితీతో పని చేస్తున్న నంద్యాల డిఏ హెచ్ఓ పై నిరాధర ఆరోపణలు చేయడం, అగ్రవర్ణ ఉద్యోగులు దాడికి పాల్పడడం సహించరాని విషయం. ఎవరైతే కర్నూలు నంద్యాల జిల్లాల నుండి వచ్చి నిరసనలు తెలిపారు వారిని సుమోటోగా తీసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్చేస్తున్నామని, కర్నూలు నుండి రావాల్సిన అవసరం ఏముంది. గిరిజన అధికారిపై కక్షపూరితంగానే వచ్చినట్లు తెలుస్తోందని అన్నారు. ఉద్యోగాలు వదిలేసి, సక్రమంగా డ్యూటీలు చేయకుండా ఒక అధికారిపై కించపరిచే విధంగా వ్యవహరించి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిన కింది స్థాయి ఉద్యోగులను కచ్చితంగా శిక్షించాలి. మరో అధికారిపై ఇలా ప్రవర్తించకుండా

డాక్టర్ గోవింద నాయక్ పై కుల వివక్షను ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాల నాయకులతో, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారితో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కులవివక్షతకు గురైన డాక్టర్ గోవింద నాయక్కి న్యాయం చేయాలని వక్తులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సుంకన్న, ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు రామచంద్రుడు, స్టూడెంట్ యూనియన్ డెమొక్రటిక్ రియాజ్, రాయలసీమ స్టూడెంట్ యూనియన్ ఓబులేసు సిపిఐ ఎంఎల్ గాలి రవిరాజ్, మాల మహానాడు గౌరవ అధ్యక్షుడు లింగస్వామి, వాలి నాయక్, కటారి కృష్ణ నాయక్, 21 వ వార్డు ఇన్చార్జి అంజి, ధర్మానాయక్, మరియు ఇతర సంఘాల నేతలు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ సెప్టెంబర్ 03:
గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.
ఈ సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ , బొమ్మల సత్రం నందు వైబి శ్రీధర్ రెడ్డి (పిడి డిఆర్డిఏ) , సోమశివారెడ్డి (జేఈవో) , పివీ ప్రతాప్ రెడ్డి (డిఎస్డిఓ ఏపీ ఎస్ఎస్ డి సి) , కే సుబ్బన్న (డిపిఓ ఏపీ ఎస్ ఎస్ డి సి) , డి హుస్సేన్ బాబు (ఎన్టిఓ ఏపీ ఎస్ ఎస్ డి సి) , 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్



మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 8 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 750 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం



జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నార. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ సెప్టెంబర్ 03:**
ఆశావర్కర్స్కు వేతనాలు పెంచాలని, 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీఓలు మరియు సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ జగజ్జనని నగర్ డాక్టర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు ఆశా వర్కర్స్ యూనియన్ పట్టణ గౌరవాధ్యక్షులు లక్ష్మణ్ ఆశ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షురాలు శివమ్మ,ఆశా వర్కర్స్ శివమ్మ సోనీ హేమలత లక్ష్మి షాహినా దివ్యవాణి వీణప్రియ వెంకటలక్ష్మి రామాంజనమ్మ




లు, గాంధీనగర్ వైయస్సార్ నగర్ లోని ఆశా కార్యకర్తలు వైఎస్ఆర్ నగర్ లోని డాక్టర్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో లలితమ్మ, సుజాత, ప్రేమ జ్యోతి, సుభద్ర, భ్రమరాంబిక లతో పాటు ఆశాలు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కు వేతనాలు పెంచాలని కోరుతున్నామని, ఆశా వర్కర్ల సమస్యలపై కుటుంబ సంక్షేమశాఖ అధికారులు యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీఓలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నామని,సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఆశా వర్కర్స్కు విడుదల చేయవల్సిన ఒప్పంద జిఓలు తాత్కలికంగా నిలుపదల చేసినవి వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాము. పనిభారంతో అల్లాడుతున్న ఆశావర్కర్స్ సమస్యలపై సార్వత్రిక ఎన్నికలరీత్యా జాయింట్ మీటింగ్స్ జరగలేదు. ఫీల్డ్వర్క్, సెంటర్వర్క్, అదనపుపనులు, పనిచేయని సెల్ఫోన్స్తో మెజారిటీ ఆశాలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఒక గంట పర్మిషన్ కావాలన్నా, ఒకరోజు సెలవు కావాలంటే అధికారుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోందని,స్థానిక సమస్యల పరిష్కారానికి జిల్లాల్లో జాయింట్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలని, ఒప్పంద జీఓలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కృష్ణా నది రిటైనింగ్ వాల్ కట్టించింది ఎవరు..?

### - వైసీపీకి కౌంటర్ ఇచ్చిన కన్నా లక్ష్మీనారాయణ.

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 03:
తాము కట్టిన రిటైనింగ్ వాల్ వల్లే కృష్ణా నది విజయవాడపై పొంగి పొర్లకుండా ఆగిందని వైసీపీ నేతలు చెప్పుకోవడంపై సత్తెనపల్లి టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు కొడాలి నాని, అనిల్



కుమార్ యాదవ్ రిటైనింగ్ వాల్ పై నిలుచున్న ఓ పాత ఫొటోను కూడా కన్నా పంచుకున్నారు.

"కృష్ణ లంక వద్ద రిటైనింగ్ వాల్ కట్టింది వైసీపీ అని ప్రచారం చేసుకుంటున్నారు కదా...! మరి మాజీ మంత్రులు కొడాలి నాని, అనిల్ కుమార్ యాదవ్ ఇద్దరూ కలిసి అదే కృష్ణ లంక రిటైనింగ్ వాల్ మీద నిలుచున్నారు... అది మీరు కట్టిందేనా? అని వైసీపీని ప్రశ్నించారు. ఆ ఫొటో 2019 ఆగస్టు 18న తీసిందని... వైసీపీ అధికారంలోకి వచ్చింది 2019 జూన్ లో అని కన్నా వెల్లడించారు. మరి మూడు నెలల్లోనే రిటైనింగ్ వాల్ కట్టారా? అని నిలదీశారు. ఇకనైనా తప్పుడు ప్రచారాలకు తెర దించండి అని హితవు పలికారు.

# ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్03: ఆశావర్కర్ర్కు వేతనాలు పెంచాలని, 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీఓలు మరియు సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ తిమ్మాపురం, చాపిరేవుల పీహెచ్సీలలోని డాక్టర్స్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ ఈ సందర్భంగా మంగళవారం జరిగిన ఆశాడే మీటింగ్లలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వీ.బాల వెంకట్ లు మాట్లాడుతు వర్కర్స్ కు పని భారం తగ్గించాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రమాదవశాత్తు ఆశ వర్కర్ చనిపోతే వారి కుటుంబంలోనే ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆశ వర్కర్స్ ఉద్యోగం కల్పించడంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలన్నారు.చెడిపోయిన సెల్ ఫోన్ల స్థానంలో కొత్త సెల్ ఫోన్లు ఇచ్చి 4జి సిమ్ ఇవ్వాలని, ఆశా వర్కర్స్ కు ఏఎన్ఎం గా ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశ వర్కర్లకు వర్తింపచేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశ వర్కర్లకు వేతనాలు పెంచాలని వారికి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆశ వర్కర్స్ తో వెట్టిచాకిరి చేయించుకుంటుంది తప్ప వారికి తగిన వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు.



ఇప్పటికైనా ఆశా వర్కర్ల యొక్క పనిని వారి యొక్క కష్టాన్ని గుర్తించి ప్రభుత్వాలు వారికి ఇచ్చినటువంటి వాగ్దానం ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. ఆశా వర్కర్స్ కు వేతనాలు పెంచాలని కోరుతున్నామని, ఆశా వర్కర్ల సమస్యలపై కుటుంబ సంక్షేమశాఖ అధికారులు యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీఓలు వెంటనే విడుదల చేయాలని కోరారు.సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఆశా వర్కర్ర్కు విడుదల చేయవల్సిన ఒప్పంద జిఓలు తాత్కలికంగా నిలుపదల చేసినవి వెంటనే విడుదల చేయాలని అన్నారు. పనిభారంతో అల్లాడుతున్న ఆశావర్కర్స్ సమస్యలపై సార్వత్రిక ఎన్నికలరీత్యా జాయింట్ మీటింగ్స్ జరగలేదని ఫీల్డ్వర్క్, సెంటర్వర్క్, అదనపుపనులు, పనిచేయని సెల్ఫోన్స్తో మెజారిటీ ఆశాలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఒక గంట పర్మిషన్ కావాలన్నా, ఒకరోజు సెలవు కావాలంటే అధికారుల దయా దాక్షిణ్యలపై ఆధారపడాల్సి వస్తోందని,స్థానిక సమస్యల పరిష్కారానికి జిల్లాల్లో జాయింట్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలని, ఒప్పంద జీఓలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారతి మాధవి సుభాషిని తోపాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహార పదార్థాలు విద్యార్థులకు ఇవ్వండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 03: డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం ద్వారా పాఠశాల విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం వడ్డించే ఆహార పదార్థాలు మొక్కుబడి రీతిలో గాకుండా నాణ్యతతో అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వంట ఏజెన్సీలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథక అమలులో సాంఘిక సంక్షేమ శాఖాధికారి చింతామణి, డీఈఓ సుధాకర్ రెడ్డి, పీడియాట్రిషన్, న్యూట్రిషన్ డాక్టర్లు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సెక్రటరీలు, వంట ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం కింద నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని వంట ఏజెన్సీలను ఆదేశించారు. రోజు వారి మెనూ, మన జిల్లాలోని ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అందరి అభిప్రాయాలను తీసుకొని వాటిలోని మార్పులు చేర్పులపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.సంక్షేమ హాస్టల్లో పిల్లలకు వడ్డించే అన్నం మొక్కుబడి రీతిలో మెత్తగా, గట్టిగా వండకుండా సరైన పరిమాణంలో అన్నం వండితే పిల్లలకు కడుపు నొప్పి సమస్య రాదని కలెక్టర్ తెలిపారు. కోడిగుడ్డు, రాగి జావా లేదా ముద్ద, స్వీట్ పొంగల్ తదితర పోషక పదార్థాలు పిల్లలు ఏ విధంగా ఇష్టపడతారో ఆ రీతిలో వంట చేసేందుకు సిద్ధమై పిల్లలకు ఇచ్చేందుకు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోషక విలువలు ఉన్న ఆకుకూరలు, కూరగాయలతో పప్పు, కర్రీ, సాంబారు తదితర ఆహార పదార్థాలు తయారుచేసి వేడివేడిగా ఇచ్చే పరిస్థితికి రావాలన్నారు. ప్రభుత్వ .మెను ప్రకారం ఏ రోజు ఏ ఆహార పదార్థాలు వండాలి.... కూరగాయలు, చెట్నీ కాంబినేషన్ తో సహా వంట చేసే విధానంపై కూడా నిర్వాహకులకు అవగాహన కల్పించారు. డొక్కా సీతమ్మ గారి గొప్పతనం వివరిస్తూ... శుభ్రమైన భోజనం ఏర్పాటు, వంటశాల పరిశుభ్రత, భోజనశాల పరిశుభ్రత మరియు బియ్యం మొదలగు వంట సామాన్లు భద్రపరిచే స్థలం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. రుచికరమైన భోజనము, పరిశుభ్రత, మంచి అలవాట్లే విద్యార్థులందరూ మధ్యాహ్నం బడి భోజనం తినేలా చేస్తాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాల సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు చొరవ తీసుకొని, చేతిని శుభ్రపరచే పద్ధతులు మరియు మరుగుదొడ్లను ఉపయోగించే విధానాలను నేర్పించాలని అలాగే విద్యార్థులకు న్యూట్రిషన్ గార్డెన్ పెంపొందించడంలో వారి సహాయ సహకారాలు అందిస్తూ, విద్యార్థులు ఐక్యతను చాటించాలని పేర్కొన్నారు. తాను ప్రతి రోజు ఒక పాఠశాలను సందర్శించి ఎం.డి.ఎం ను స్వయంగా పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై జనసేన ఎమ్మెల్యే తిరుగుబాటు.?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 03: టిడిపి కూటమి ప్రభుత్వంపై జనసేన ఎమ్మెల్యే ఆగ్రహంగా ఉన్నారా? నియోజకవర్గంలో తన మాట చెల్లుబాటు కాకపోవడం పై అసంతృప్తికి గురయ్యారా?టిడిపి నేతల పెత్తనాన్ని సహించలేకపోతున్నారా? అందుకే తిరుగుబాటుకు ప్రయత్నించారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జనసేన ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించింది. పొత్తులో భాగంగా 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ శత శాతం విజయం సాధించింది. రాష్ట్ర క్యాబినెట్లో మూడు మంత్రి పదవులను పొందింది. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక నాలుగు శాఖలతో పాటు డిప్యూటీ సీఎం హోదాను దక్కించుకున్నారు. టిడిపి తో పొత్తు మరో 10 ఏళ్ల పాటు కొనసాగాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. అప్పుడే ఈ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. జనసేన శ్రేణులకు సైతం ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. టిడిపి తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అయితే ఇప్పుడు ఏకంగా ఒక ఎమ్మెల్యే టిడిపి కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంతకీ ఆయన ఎవరంటే పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు. ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి జనసేనలో చేరారు ఆయన. పొత్తులో భాగంగా పెందుర్తి సీటును జనసేనకు కేటాయించారు. ఇప్పటికే అక్కడ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి టిడిపి ఇన్చార్జిగా ఉన్నారు. ఆయనకు కాదని పంచకర్ల రమేష్ బాబుకు జనసేన తరఫున టికెట్ ఇచ్చారు. దీంతో బండారు సత్యనారాయణమూర్తి మాడుగులకు షిఫ్ట్ కావాల్సి వచ్చింది. అయితే ఎన్నికల్లో ఇద్దరూ గెలిచారు.



### తీవ్ర అసంతృప్తి

అయితే పెందుర్తి నియోజకవర్గం లో తన మాట చెల్లుబాటు కావడం లేదన్నది పంచకర్ల రమేష్ బాబు బాధ. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున ఇదే పెందుర్తి నుంచి గెలిచారు పంచకర్ల. బండారు సత్యనారాయణమూర్తి పై గెలవడంతో వారిద్దరికీ అంతగా పడడం లేదు. అందుకే ఈ ఎన్నికల్లో తనకు టికెట్ కావాలని పట్టు పట్టారు బండారు సత్యనారాయణమూర్తి. చివరకు మాడుగుల వెళ్లినా..పెందుర్తి పై మాత్రం ఆశ చావలేదు. అందుకే పెందుర్తి పై పట్టు సాధిస్తున్నారని తెలుస్తోంది. దీంతో పంచకర్ల రమేష్ బాబు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

### చెల్లని సిఫార్సులు

తాజాగా పోలీస్ అధికారుల బదిలీలు జరిగాయి. తన నియోజకవర్గంలోని పెందుర్తి, పరవాడ పోలీస్ స్టేషన్లలో అనుకూల అధికారుల కోసం లేఖలు ఇచ్చారు ఎమ్మెల్యే. కానీ ఎమ్మెల్యే సిఫారసులు పని చేయలేదు. ఎమ్మెల్యే ఒకరిని సూచిస్తే.. మరొకరిని అక్కడ నియమించారు. సాక్షాత్ హోం మంత్రి వంగలపూడి అనిత ఇదే జిల్లాకు చెందినవారు. తన లేఖలకు కనీస పరిగణలోకి తీసుకోకపోవడంతో పంచకర్ల రమేష్ బాబు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అందుకే పోలీస్ శాఖ పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తనకున్న సెక్యూరిటీని సరెండర్ చేశారు. దీంతో ఇది హాట్ టాపిక్ గా మారింది. ఒక విధంగా చెప్పాలంటే టిడిపి కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు చేసినట్టేనని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

### బండారు తీరే కారణం

పెందుర్తిలో పట్టు బిగించాలన్నది బండారు సత్యనారాయణమూర్తి ప్రయత్నం. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు పరవాడ నియోజకవర్గం ఉండేది. అక్కడ సుదీర్ఘకాలం బండారు సత్యనారాయణమూర్తి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. అతనికి అక్కడ క్యాడర్ ఉంది. అందుకే తన రాజకీయ వారసుడిగా కుమారుడిని తెరపైకి తెచ్చారు. ఎన్నికల్లో కుమారుడికి టికెట్ ఇవ్వాలని చంద్రబాబుకు కోరారు. అయితే పెందుర్తి జనసేనకు కేటాయించడంతో కొద్దిరోజులపాటు బండారు సత్యనారాయణమూర్తి అసంతృప్తికి గురయ్యారు. వైసీపీలో చేరతారని కూడా ప్రచారం సాగింది. అయితే కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సత్యనారాయణమూర్తికి స్వయానా అల్లుడు. కింజరాపు కుటుంబం ఒత్తిడి మేరకు బండారు సత్యనారాయణమూర్తికి అప్పటికప్పుడు మాడుగుల టిక్కెట్ ఇచ్చారు. అయితే మాడుగులలో గెలిచినా.. పెందుర్తి పై మాత్రం ఆశ తగ్గలేదు. అందుకే తన మాటని నెగ్గించుకోవాలని భావిస్తున్నారు. అయితే ఇది పంచకర్ల రమేష్ బాబుకు ఇబ్బందిగా మారుతోంది. అందుకే ఆయన ప్రభుత్వానికి తెలియచెప్పేలా తన సెక్యూరిటీని సరెండర్ చేయడం విశేషం.

# గత ప్రభుత్వం బుడమేరును నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ ముప్పు.!

*(మొదటి పేజి తరువాయి)*

ప్రజలు ఆందోళన చెందవద్దు, పంచాయతీరాజ్ తరఫున, రాష్ట్ర విపత్తు నివారణ, కి ద్ర ఎన్డీఆర్ఎఫ్ బలగాలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయిలో తిరుగుతూ పరిస్థితులు తెలుసుకుంటున్నారు. అతి తక్కువ సమయంలో ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుంది ప్రభుత్వం. భవిష్యత్తులో ఇలాంటి విపత్తుల నుండి నష్టం జరగకుండా చూస్తాం.రాష్ట్ర యంత్రాంగం మొత్తం సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఐఏఎస్ అధికారులంతా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. వరద ప్రభావిత ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నాను.ఎప్పుడూ లేనంతగా వర్షాలు, వరద రావడం కారణంగా చాలా ప్రాంతాలు నీట మునిగాయి.ముఖ్యమంత్రి ఏసీబీన్ , మంత్రులు, ఏమ్మెల్యే లు క్షేత్రస్థాయిలో పరిస్థితులు పర్యవేక్షిస్తున్నారు.పంచాయతీరాజ్ శాఖ తరఫున ప్రజలకు సహాయ కార్యక్రమాలు, ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు పునరుద్ధరించేందుకు పనిచేస్తున్నారు.ప్రభుత్వం తరఫున సహాయక చర్యల్లో దాదాపు 188 బోట్లు, 5 హెలికాప్టర్లు, 283 మంది గజ ఈతగాళ్లు పాల్గొంటున్నారు. 3 లక్షల ఆహార పొట్లాలు పంపిణీ చేశాం. అత్యవసర సహాయం కావలసిన వారు 112, లేదా 1070, 18004250101 నెంబర్లకు కాల్ చేయండి, వెంటనే కంట్రోల్ రూం సిబ్బంది మీకు అందుబాటులో సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటారు. భవిష్యత్తులో నష్టం తగ్గించేందుకు ప్రతీ నగరానికి మాస్టర్ ప్లాన్ సిద్దం చేస్తున్నాం.

నేను ఒకటో తారీకు రోజునే వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిద్దాం అనుకున్నాను, కాకపోతే నేను వస్తే సహాయ కార్యక్రమాలకు ఇబ్బంది ఉంటుంది అని రాలేదు. నేను సాయపడలే తప్ప, ఆటంకం కాకూడదు. అధికారులు 72 గంటలుగా కష్టపడుతున్నారు. నేను పర్యటనకు వచ్చి మళ్ళీ వారిని ఇబ్బంది పెట్టదలచుకోలేదు అందుకే వరద ప్రాంతాలకి వెళ్ళలేదు. నేను బయటకు రాలేదు అనే విమర్శలు అనవసరం. పంచాయతీ రాజ్ శాఖ నుండి పూర్తిస్థాయిలో సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి. బయటకు వస్తేనే కాదు, నేను చేసే పనులు అధికార యంత్రాంగంతో కలిసి ఎప్పటికప్పుడు చేస్తూ ఉన్నాను. నేను ధైర్యం చెప్పడానికి వెళ్తే అక్కడ ప్రజలకు ఇబ్బందులు అవ్వకూడదు, సహాయక కార్యక్రమాలకు ఇబ్బంది కాకూడదు అనే బయటకు రాలేదు, ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రజలకు సహాయక చర్యలు చేపడుతుంది ఇది ఒక ప్రకృతి విపత్తు. ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే ఈ విపత్తు దురదృష్టకరం. బుడమేరును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లే ఇప్పటి ముప్పు. బుడమేరుకు సంబంధించిన నిర్వహణ పనులను గత ప్రభుత్వం చేయలేదు. అన్ని చోట్ల పడ్డ వానలు మనకు ముంపులా వచ్చాయిగత ప్రభుత్వం ఔట్ లెట్స్ మీద దృష్టి పెట్టలేకపోయింది. వరద తగ్గగానే ఫ్లడ్ కెనాల్స్ ఎలా ఏర్పాటు చేయాలని చర్చిస్తాం. వరద బాధితుల కోసం 262 ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేశాం. 176 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అందరం సహాయ కార్యక్రమాలలో పని చేస్తున్నాం. 72 గంటలుగా నిద్ర కూడా లేకుండా అధికారులు అందరూ పని చేస్తున్నారు. విపత్తు తలెత్తగానే ప్రభుత్వం సత్వరమే స్పందించి ఎఫెక్టివ్ గా పని చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు, రెస్క్యూ ఆపరేషన్స్ కి నా పర్యటన ఆటంకం కారాదు. ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం.ముఖ్యమంత్రి సహాయ నిధికి నా వంతుగా రూ.కోటి విరాళం అందిస్తున్నాను. ప్రజలు సహాయం కోసం 112, 1070, 18004250101 ఫోన్ చేయవచ్చు.

# నీకు ఆడ బిడ్డలున్నారు కదా.. జగన్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 03: బాలీవుడ్ నటి జైత్వానీ వ్యవహారంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. మాజీ జగన్పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఆయనపై షాకింగ్ కామెంట్స్ చేశారు. అంతేకాదు.. ఆయనకూ ఇద్దరు ఆడబిడ్డలున్నారు కదా? అని ప్రస్తావిస్తూ, జైత్వాల్ వ్యవహారంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఈ కేసులో నాటి సీఎం వైఎస్ జగన్ అనుసరించిన వ్యవహార శైలిని తూర్పారబట్టారు. ఆయనకూ ఇద్దరు బిడ్డలున్నారు కదా? జైత్వాల్కు జరిగిన అన్యాయంపై ఎందుకు స్పందించలేదని అని ప్రశ్నించారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన షర్మిల.. ముంబై నటి కాదంబరి జైత్వాల్ను కట్టడి చేయడానికి, ఆమెను అడ్డుకోవడానికి ఎన్నో ప్లాన్స్ వేశారని విమర్శించారు.కాదంబారి జైత్వాల్ ఒక మహిళా డాక్టర్ అని.. ఆమెను మానసికంగా వేధించారని విమర్శించారు. యాక్టింగ్ ఫీల్డ్లోకి వచ్చి ఎదగాలని భావించిన మహిళను మానసికంగా వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జైత్వాల్ సామాన్యురాలైతే రూ. 100 కోట్లు ఇచ్చి నొక్కిపెట్టేసేవారన్నారు. జైత్వాల్కి అండగా పోరాటం చేయడానికి తాము సిద్ధం అని షర్మిల ప్రకటించారు. ఉన్నతమైన కుటుంబం నుంచి వచ్చిన మహిళను ఇక్కడికి తీసుక వేధించడమే కాకుండా కేసులు పెట్టి జైల్లోకి పంపించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

# 22 కి.మీ జేసీబీపైనే

*(మొదటి పేజి తరువాయి)*



తమకు సాయం చేరిందని...ఇప్పుడు కాస్త వరద తగ్గడంతో సాంత్వన చేకూరిందని ఆ ప్రాంత ప్రజలు చెప్పారు. సితార సెంటర్ నుంచి కార్లు వెళ్లలేని పరిస్థితుల్లో కాన్వాయ్ పక్కన పెట్టి జెసిబి ఎక్కి ముందుకు కదిలారు. దారి పొడవునా బాధితులతో మాట్లాడారు. అదే జేసీబీపై జక్కంపూడి వెళ్లి అక్కడ బాధితులను కలిసి ప్రజలకు అందుతున్న వరద సాయంపై తెలుసుకున్నారు. అక్కడి నుండి వాంబే కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, నున్న, కండ్రిక ఇన్నర్ రింగ్ రోడ్ కు వచ్చారు. అక్కడికి తన కాన్వాయ్ రావడంతో అక్కడి నుంచి కారు ఎక్కి కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ విధంగా దాదాపు నాలుగున్నర గంటల పాటు సిఎం అన్ని ప్రాంతాల్లో జేసీబీపైనే ప్రయాణం చేశారు. పలు ప్రాంతాల్లో బాధితుల సమస్యలు విన్న సిఎం అధికారులను పిలిచి వార్నింగ్ ఇచ్చారు. సమన్వయం లోపం కారణంగా వేగంగా సాయం అందకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల్లో బాధ్యత, భయం తీసుకురావాలనే కారణంతోనే తాను స్వయంగా మూడు రోజులుగా అన్ని ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు సీఎం తెలిపారు. అధికారులు బాధ్యత, మానవీయకోణంలో పనిచేయాలని సిఎం అన్నారు. సరిపడా ఆహార ప్యాకెట్లు పంపుతున్నా ఎందుకు చేరవేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. నీరు తగ్గని ప్రాంతాల్లో ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలని సూచించారు. సితార సెంటర్ లో బయలు దేరిన ముఖ్యమంత్రి మళ్లీ వెనక్కి వస్తారని అధికారులు కాన్వాయ్ ను అక్కడే ఉంచారు. అయితే సిఎం అక్కడి రాకపోగా ఏ ప్రాంతానికి వస్తారో తెలియకపోవడంతో కాన్వాయ్ ను పలు చోట్లకు తిప్పారు. ప్రతి ప్రాంతాన్ని చూడాలని, సాధ్యమైనంత ఎక్కువ మందిని కలవాలని సిఎం భావించారు. దీంతో అనేక ప్రాంతాల్లో నాలుగున్నర గంటల పాటు ఆయన పర్యటన జేసీబీపైనే సాగింది. మధ్యాహ్నం భోజనం కూడా చేయకుండా సిఎం వరద బాధిత ప్రాంతాల్లోనే పర్యటించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు వదర ప్రాంతం నుంచి బయటకు వచ్చారు. సితార సెంటర్ వద్ద వరద ప్రాంతంలో అడుగు పెట్టిన ముఖ్యమంత్రి పలు చోట్ల పర్యటించి రామవరప్పాడు వంతెన సమీపంలో సాధారణ ప్రాంతానికి చేరుకున్నారు. సిఎం అక్కడికి వచ్చే సరికి ఆయన కాన్వాయ్ కూడా ఆ ప్రాంతానికి రాలేదు. దీంతో మరికొంత దూరం అయన జేసీబీపైనే ముందుకు సాగారు. సిఎం రూట్ పై సమాచారం అందుకున్న కాన్వాయ్ అక్కడికి చేరుకోవడంతో అక్కడ నుంచి తన వాహనంలో విజయవాడ కలెక్టర్ కార్యాలయానికి చంద్రబాబు చేరుకున్నారు. ఈ నాలుగున్నర గంటల పర్యటనలో ఎక్కడికక్కడ అధికారులకు ఆదేశాలు, సూచనలు ఇస్తూ ముందుకు సాగారు. సిఎంతో పాటు విజయవాడ పోలీస్ కమిషనర్ కూడా పర్యటిచారు. వరద కారణంగా ఇతర వాహనాలు వెళ్లే అవకాశం లేకపోవడంతో సిఎం సెక్యూరిటీలోని కొంత మంది సిబ్బంది మాత్రమే ముఖ్యమంత్రితో వెళ్లగలిగారు.